ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


5

జయశంకర్

భూపాలపల్లి

ములుగు

సోమవారం 22 ఏప్రిల్ 2024



ఎడారిలా మారిన మానేరు నది

ఎండిపోయి నది..

- ఎత్తిపోతున్న ఫిల్టర్‌బోర్లు
- ఇసుక తవ్వకాలు, చెక్‌డ్యామ్‌లతో తీవ్ర నష్టం
- అన్నదాతలకు తప్పని అష్టకష్టాలు
- యాసంగికి నీరులేక ఇబ్బందులు
- పంటలు కాపాడుకునేందుకు నది వద్దే రైతన్నలు

ఎడారిలా మానేరు

కాటారం, ఏప్రిల్ 21: మానేరు నది ఎడారిలా మారింది. చుక్కనీరు లేక వెలవెలబోతోంది. వర్షాలు సక్రమంగా కురవకపోవడంతోపాటు ఆదేపనిగా ఇసుక తవ్వకాలు, అక్కరకురాని చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టడంతో నీళ్లు లేకుండా పోయాయి. ఒకసారి నది ఇసుక తెన్నెల్లో బోర్ డ్రిల్ చేస్తే మూడు, నాలుగేళ్ల పాటు పంటలు పండించే అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. ఏడాదిలో రెండు పంటలు సాగుచేయడానికి వేసుకున్న ఫిల్టర్ బోర్లు ఎత్తిపోవడంలో మరింత లోతుగా బోర్లు వేయడానికి రైతులు శ్రమిస్తున్నారు. రాత్రనక, పగలనక నదిలోనే ఉండి పంటలు కాపాడుకునే పరిస్థితి తలెత్తింది. గోదావరికి ఉపనది అయిన మానేరులో గతంలో మండు వేసవిలోనూ చిన్న పాయలాగా నీటి ప్రవాహాలు ఉండేవి. ప్రస్తుతం ఇసుక దిబ్బలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. టేకుమట్ల మండలం నుంచి మొదలుకొని మల్హర్, కాటారం మండలాల్లో ఈ నది వెలవెలబోతోంది.

మానేరు పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల్లో రైతులు ఏడాదిలో రెండు పంటలు పండిస్తుంటారు. ప్రధానంగా వానాకాలం, యాసంగిలో అధికంగా వరి, కొద్దిపాటి విస్తీర్ణంలో మొక్కజొన్న సాగవుతోంది. కాటారం మండలంలోని లక్ష్మీపూర్ నుంచి విలాసాగర్, గంగారం మొదలుకొని మల్హర్, టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని పలు గ్రామాల పరిధిలోని 2,150 ఎకరాలు మానేరు పరీవాహక ప్రాంతంలో ఉన్నాయి. మానేరు తప్ప ఇక్కడ మరో జనవరుల లేదు. వానాకాలం ఉపరితలంలో ఉన్న నీటిని రైతులు వినియోగించుకుని పంటలు సాగుచేస్తుండగా యాసంగిలో మాత్రం నది గర్భంలో డ్రిల్లింగ్ చేసి ఫిల్టర్ బోర్లు, పైప్‌లైన్ల ద్వారా పంటలు పండిస్తుంటారు. పలు గ్రామాల పరిధిలో 2 వేలకు పైగా ఫిల్టర్ బోర్ల ద్వారా ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి పంట సాగైంది.



మానేరు నది ఇసుక తెన్నెల్లో ఫిల్టర్ బోర్లు



ఎండిపోతున్న వరి పంట

రైతన్నలకు తప్పని వ్యయ ప్రయాసలు

గతంలో మానేరు ఒడ్డు సమీపంలోని ఇసుక దిబ్బల్లో సుమారు 10ఫీట్ల లోతులో ఫిల్టర్‌బోర్‌ను ఒకసారి డ్రిల్లింగ్ చేస్తే వరసగా మూడు నాలుగు యాసంగి సీజన్లు పంటలు పండించేవారు. పైప్‌లైన్ల ద్వారా నీరందించడానికి ఇబ్బంది ఉండకపోయేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం మానేరు ఎడారిగా మారడం, అన్నారం బ్యారేజీలో నీటి నిల్వ శూన్యం కావడం, అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతుండటంతో ఫిల్టర్ బోర్లు ఎత్తిపోతున్నాయి. దీంతో నదిలో మరింత దూరంగా లోతుగా ఫిల్టర్ బోర్ డ్రిల్లింగ్ చేసే పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యాసంగి సీజన్‌లో ఒక్కో రైతు మూడు, నాలుగు ఫిల్టర్ బోర్లు డ్రిల్లింగ్ చేయిస్తూ అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారు. 25 ఫీట్ల లోతులో ఇసుక లేకుండా రేగడిమట్టి వస్తుండటంతో మోటార్లకు నీరు అందని పరిస్థితి తలెత్తింది.

నాలుగు ఫిల్టర్ బోర్లు డ్రిల్లింగ్ చేయించా..

- గుర్రాల రాజమల్లు (రైతు, గంగారం)



గతంలో ఒక్కసారి 10-12 పీట్ల లోతులో ఫిల్టర్ బోర్ డ్రిల్లింగ్ చేస్తే మూడు, నాలుగు పంటలు పండించేవాణ్ణి. ఫిల్టర్ బోర్ ఎత్తిపోవడంతో ప్రస్తుతం యాసంగి వరిని కాపాడటానికి నాలుగుసార్లు వేశాను. దీంతో రూ.20వేలు ఖర్చు అయింది. నదికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న పొలానికి పైప్‌లైన్ ద్వారా నీరందించడానికి నానాయాతన పడతున్నా.

కనుమరుగవుతున్న నీటి ప్రవాహం


మానేరు నదిలో ప్రభుత్వం ఇసుక క్వారీలకు అనుమతి ఇచ్చింది. ఇదే క్రమంలో పలువురు అక్రమార్కులు అనధికారికంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడేస్తుండటంతో మానేరు ఎడారిలా మారింది. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ప్రయోజనం లేని చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టడంతో నీటి ప్రవాహాలు నిలిచిపోయి నది ఎండిపోయింది. చెక్‌డ్యామ్‌లు భారీ వర్షాలతో వరదలకు దెబ్బతినడంతో పరిస్థితి రెంటికీ చెడ్డరేవడిలా మారింది.



ఫిల్టర్ బోరు డ్రిల్లింగ్ చేస్తున్న రైతులు

నది వద్దే అన్నదాతలు..

యాసంగి పంట నీటి తడులకు దెబ్బతినకుండా రైతులు నానాపాట్లు పడుతున్నారు. ఎడారిలా మారిన మానేరు నదితో భూగర్భజలాలు అడుగంటిపోయి ఫిల్టర్ బోర్లు ఎత్తి పోతున్నాయి. రోజుల వ్యవధిలోనే ఫిల్టర్ బోర్లు మరోచోట డ్రిల్లింగ్ చేయడం, మోటార్లు సక్రమంగా నీటిని ఎత్తిపోసే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు రాత్రి, పగలు మానేరు నదిలోనే ఉంటున్నారు. కుటుంబ సభ్యులు భోజనాలు, దుస్తులు తెస్తే అక్కడే స్నానపానాదులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రైతు ఫిల్టర్ బోర్ల కోసం రూ.20 వేల నుంచి 30వేలు అదనంగా ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.



కడియం శ్రీహరిని కొనే దమ్ము

ఎవరికీ లేదు!

- ఏ రకమైన అవినీతి మరక లేదు.. భూకబ్జాలు, కాంట్రాక్టులు లేవు
- కేసీఆర్‌కు భక్తి ఎక్కువ.. కావ్యకు పార్టీ ఫండ్ ఇచ్చినట్లు ప్రమాణం చేస్తారా..?
- నా వ్యక్తిగతాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచారం
- నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం
- కడియం కావ్యది షెడ్యూల్ కులం.. హిందూ మహిళే..
- బీఆర్‌ఎస్‌కే కాదు ఎవరికీ ఎప్పుడు ద్రోహం చేయలేదు.. చేయను కూడా
- వరంగల్ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉంది.. కావ్య గెలుపు పక్కా
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

7లో

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

'కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్క అవినీతి మరకలేదు.. భూ కబ్జాలకు పాల్పడలేదు.. దందాలు చేయలేదు.. నా వ్యక్తిగతాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం' అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎవరూ లేకపోవటం వల్లే బీఆర్‌ఎస్ కావ్యకు టికెట్ ఇచ్చిందని, పార్టీ ఫండ్ తీసుకున్నట్లు సాక్ష్యాలతో నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని అన్నారు. కావ్య కులాన్ని, మతాన్ని వివాదం చేయటం తదితర అంశాలను 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కడియం ప్రస్తావించారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం

స్టేషన్‌ఘన్‌పూర్ యువకుడి మృతి - 8లో

పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

ఐదుగురిపై కేసు నమోదు



అదుపులోకి తీసుకున్న వాహనాలతో పోలీసులు

గోవిందరావుపేట, ఏప్రిల్ 21: పశువుల అక్రమ రవాణాను పస్రా పోలీసులు అడ్డుకున్నారు. పలువురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి గోవిందరావుపేటలో ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక డీసీఎం, రెండు గూడ్స్ వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 54 పశువులను గుర్తించి పట్టుకున్నారు. పశువులను తరలిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన గుగులోత్ బాలాజీ, కొమ్మాలకు చెందిన ధరంసోత్ శ్రీను, పల్లె ప్రభుదేవా, ములుగు మండలం మల్లంపల్లికి చెందిన ఎదునూరి యుగేందర్, జంగాలపల్లికి చెందిన కనకం నరేష్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం



చికిత్సపొందుతున్న పంచాయతీ కార్యదర్శి శ్రావణి

గణపురం, ఏప్రిల్ 21: పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండలంలోని గాంధీనగర్‌లో పల్లెబోయిన శ్రావణి కర్కపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న ఆమె అక్కడికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చిన శ్రావణి బట్టలు ఆరేసుకొనే తాడుతో ఫ్యాన్‌కు ఉరి బిగించుకున్నారు. గమనించిన భర్త నరేష్ వెంటనే తాడును తొలగించి శ్రావణిని కాపాడారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. శ్రావణి ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు. ఈ ఘటన సమాచారం తమకు లేదని, ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పీఏసీఎస్ డైరెక్టర్ కన్నుమూత

గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి



రాజునాయక్(ఫైల్)

కాటారం, ఏప్రిల్ 21: పీఏసీఎస్ డైరెక్టర్ ముక్లోత్ రాజు నాయక్ (46) ఆదివారం కన్నుమూశారు. గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. మండలంలోని శంకరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గట్లకుంటకు చెందిన ముక్లోత్ రాజు నాయక్ గారెపల్లి(కే) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శంకరంపల్లి నుంచి డైరెక్టర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలోనే రాజు నాయక్ తుది శ్వాస విడిచారు.

ఎవరా నాయకుడు..?!

అటవీ భూమిపై కన్నేసిందెవరు..?

చర్చనీయాంశంగా సుప్రీం తీర్పు

అక్రమాలపై ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్!

కాకతీయఖని, ఏప్రిల్ 21: భూపాలపల్లి పట్టణంలోని అటవీ శాఖ భూమిపై కన్నేసిన బీఆర్‌ఎస్ నేత ఎవరనే విషయం చర్చనీయాంశమైంది. వేల కోట్ల రూపాయలు విలువల చేసే ఆ భూమిని ఓ ఆసామి పేరుతో కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో అటవీ శాఖ అధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై అటవీ శాఖకు అనుకూలంగా ఇటీవల తీర్పు ఇవ్వడం, కబ్జాకు ప్రయత్నించిన వారికి రూ. 5 లక్షల జరిమానా విధించడం సర్వత్రా చర్చకు దారి తీసింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 106.34 ఎకరాల భూమిని లాక్కోవడానికి తెరవెనుక ఆ నాయకుడు చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు చెక్కుపెట్టిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

వందల కోట్ల రూపాయల విలువ గల అటవీశాఖ భూమిపై కన్నేసి కాజేయాలని చూసిన ఆ బీఆర్‌ఎస్ నేత ఎవరనే విషయమే హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరు కూడా ఇందులో భాగస్వాములుగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతోంది. వీరి వెనుక అప్పటి ఓ మంత్రి హస్తం కూడా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. బీఆర్‌ఎస్ నేత ఒత్తిడి కారణంగానే అటవీ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు గతంలో బదిలీ అయ్యారని తెలుస్తోంది. పైగా అక్రమార్కులకు అనుకూలంగా జిల్లా స్థాయి అధికారులు కోర్టుకు నివేదికలు ఇవ్వడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

విస్మయం కలిగిస్తున్న అధికారుల తీరు

భూపాలపల్లి మండల పరిధి కొంపల్లి శివారులో ఉన్న 171 సర్వే నంబర్‌లోని 106.34 ఎకరాల భూమి తనదేనంటూ మహ్మద్ అబ్దుల్ ఖాసిం అనే వ్యక్తి 1985లో వరంగల్ జిల్లా కోర్టును ఆశ్రయించాడు. దీంతో ఆ భూమి అటవీ శాఖదేనని ఆ కోర్టు 1994లో తీర్పు చెప్పింది. దీంతో అతడు హైకోర్టులో అప్పీల్ చేశాడు. దీంతో 2018లో హైకోర్టు కూడా అటవీ శాఖకు అనుకూలంగానే తీర్పు చెప్పింది. ఈ క్రమంలో అతడు అదే కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో మార్చి 2021లో అతడికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులు మే 2021లో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆ భూమి అటవీ శాఖకు చెందిందేనని ఏప్రిల్ 2024లో సుప్రీం తీర్పు ఇచ్చింది. అయితే.. ఈ వివాదం న్యాయస్థానంలో నడుస్తుండగానే ఖాసింకు అనుకూలంగా జిల్లాలోని ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు నివేదకలు ఇచ్చారు. ఆ భూమి అతడికి చెందిందేనని పేర్కొన్నారు. ఈ అక్రమణలో 'పెద్దలు' సూత్రధారులుగా



అటవీ శాఖకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన భూమి ఇదే..

మిగతా 8వ పేజీలో...

గంజాయి స్వాధీనం

ఐదుగురిపై కేసు నమోదు

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 21: మండలంలోని చొక్కాల గ్రామ సమీపంలో పోలీసులు ఆదివారం అరకిలో గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ బండారి కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. చొక్కాల గ్రామ సమీపంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో ఎస్సై అశోక్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ సమీపంలోని శ్మశానవాటిక వద్ద ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ కనిపించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బొల్లె హేమంత్, ఆలవాల రోహిత్, జాబిర్, చొక్కాలకు చెందిన గారపు కార్తీక్, వీఆర్కేపురంకు చెందిన వేల్పుల ఉపేందర్‌లుగా గుర్తించి వారి నుంచి అరకిలో గంజాయిని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ కుమార్

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

ఎమ్మెల్యే సమక్షంలో 50 మంది చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 21: గోరికొత్తపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో పార్టీలో చేరారు. భూపాలపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఆదివారం జరిగింది. పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్వర్లపల్లికి చెందిన మాజీ సర్పంచ్ రజిత రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాజేందర్, శంకర్, రవీందర్, అనిత, శ్రీనివాస్, రవి, మల్లయ్య, రఘురాం నాయక్, రాజు, కొంరయ్య, తిరుపతి, చంద్రమౌళితో పాటు సమారు 50 మంది ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఎమ్మెల్యేను కలిసిన యూత్ సభ్యులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఆదివారం గణపురం మండలం బస్వరాజుపల్లి రామదూత యూత్ అసోసియేషన్, కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. హనుమాన్ దేవాలయం శిథిలావస్థలో ఉందని, దానిని పునఃనిర్మాణం చేసేందుకు సహకరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సింగం సుమన్, నాయకులు సుధాకర్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, సభ్యులు అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



కాలిపోయిన ఇల్లు

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 21: షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని యాకన్నగూడెంలో ఆదివారం సాయంత్రం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని గోగులపాటి రాణి ఇంట్లో సాయంత్రం సమయంలో విద్యుదాఘాతం జరిగి మంటలు చెలరేగాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గమనించిన గ్రామస్థులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న రూ.40వేల నగదు, రూ.లక్ష విలువచేసే బంగారం, బియ్యం పూర్తిగా కాలిపోయాయని బాధితురాలు తెలిపింది.

సైబర్ నేరస్థుల చేతిలో రైతు మోసం

క్రెడిట్ కార్డు నుంచి రూ. 3.31 లక్షల డ్రా

మహదేవపూర్ మండలంలో ఘటన



మహదేవపూర్, ఏప్రిల్ 21: సైబర్ నేరస్థుల చేతిలో ఓ రైతు మోసపోయాడు. ఏకంగా రూ.3 లక్షల 31 వేలు కోల్పోయాడు. మహదేవపూర్ మండలంలో ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై చక్రపాణి ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన రైతు నీళ్ల జీవన్ ఐసీఐసీఐ బ్యాంకు క్రెడిట్ కార్డు కలిగి ఉన్నాడు. మార్చి 30న ఓ వ్యక్తి అతడికి ఫోన్ చేసి తాను హైదరాబాద్ లోని ఐసీఐసీఐ బ్యాంకు నుంచి మాట్లాడుతున్నానని, క్రెడిట్ కార్డు అప్‌డేట్ చేయాల్సి ఉందని చెప్పాడు. ఈ క్రమంలో జీవన్‌కు అతడి సెల్ నుంచి ఓటీపీ వచ్చింది. ఆ నంబరు తెలపమని అతడు కోరడంతో జీవన్ చెప్పాడు. అనంతరం ఇటీవల బ్యాంకు నుంచి జీవన్‌కు ఫోన్‌కాల్ వచ్చింది. ఏకంగా రూ.3 లక్షల 31 వేలు క్రెడిట్ కార్డు ద్వారా డ్రా చేసుకున్నావని, ఆ డబ్బులు తిరిగి చెల్లించాలని బ్యాంకర్లు కోరారు. దీంతో తాను మోసపోయానని గుర్తించిన జీవన్ హుటాహుటిన హైదరాబాద్‌కు వెళ్లి బ్యాంకు అధికారులను కలిశాడు. జరిగిన విషయమంతా చెప్పాడు. వారి సూచన మేరకు మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో అతడు ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఓటీపీల ద్వారా సైబర్ నేరస్థులు మోసాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. బ్యాంకర్ల పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

కోడ్ వేళ తస్మాత్ జాగ్రత్త

- వాహనాల తనిఖీని అడ్డుకోకూడదు
- రాజకీయ పార్టీలు ఊరేగింపులు, ర్యాలీలు చేసుకోవచ్చు
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు

వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 : ఎన్నికల ప్రచారం ఇప్పుడిప్పుడే ఊపందుకుంటుంది. ఇప్పటికే ఎన్నికల నియమావళి(మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను నియమించి వాహన తనిఖీలు చేస్తున్నారు. ప్రచార కార్యక్రమాలు, సభలు, సమావేశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. బ్యాంకుల లావాదేవీలపై నిఘా పెడుతున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

వాహనాల తనిఖీని అడ్డుకోకూడదు..

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తుంటారు. వాహనాలను ఆపి పూర్తిగా పరిశీలిస్తారు. దీనిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదు. వాహనాల్లో నిషేధిత వస్తువులు ఉంటే వాటిని స్వాధీనం చేసుకుంటారు. పరిమితికి మించి డబ్బులు ఉంటే లెక్కలు,ఆధారాలు చూపాలని, మద్యం ఉంటే వాహనంతో సీజ్ చేస్తారు. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తారు.

చేయకూడనివి..

- రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు.
- పోలింగ్ రోజున ఓటర్ల రవాణాకు వాహనాలు ఉపయోగించకూడదు.
- అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదు.
- ఎన్నికల ఫలితాలపై సర్వేలు, ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం.
- ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదు.
- పోలింగ్ కేంద్రాల్లోకి అక్రమంగా చొరబడడం, ఈవీఎం, ఇతర దస్త్రాలను తొలగించడం నేరం
- తప్పుడు ప్రకటనలు, పేయిడ్ న్యూస్‌కు అనుమతి లేదు. తాత్కాలిక, శాశ్వత ఉద్యోగుల నియమాకాలు చేయరాదు.
- కోడ్ అమలులో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు అధికారులను సమీక్షలు, సమావేశాలకు పిలవకూడదు.
- పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచే ప్రచారాలు ఆపేయాలి.
- నామినేషన్లు వేసేటప్పుడు మూడు వాహనాలను, కేవలం ఐదుగురిని మాత్రమే ఆర్వో కార్యాలయంలోనికి అనుమతిస్తారు.

చేసుకోదగినవి..

- న్యాయస్థానం అనుమతి ఉన్న ఉద్యోగ నియమాకాల ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- కరువు నివారణ పనులను చేపట్టవచ్చు. కరువు ప్రాంతాలకు ఆహార సరఫరా చేయవచ్చు.
- ప్రత్యర్థి పార్టీ విధి విధానాలను విమర్శించవచ్చు. రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతితో ఊరేగింపులు, ర్యాలీలు చేయవచ్చు.

ప్రచారంలో ఇవి చేయవద్దు..

- ప్రజల మధ్య శతృత్వం పెరిగేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు.
- మతపరమైన ప్రార్థనామందిరాల్లో, కులం, మతం, ప్రాంతం, వర్గం, జాతి విభేదాలు వంటి సున్నితమైన అంశాలతో ప్రచారం చేయవద్దు.
- అనుమతి ఉన్న వాహనాల్లో మాత్రమే వెళ్లి ప్రచారం చేయాలి. ఇందులో ఐదుగురికంటే ఎక్కువగా ప్రయాణించకూడదు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ మినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333


HIT SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

RE-RELEASE BLOCKBUSTER
FAST FILLING ALL OVER LOWEST TICKET RATES



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 4వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ 6.00,9.15

SRIMANI ENTERTAINMENTS 9849703118

విజయవంతమైన 2వ వారం



అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

కోలాహలంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 21: జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జేఎన్ఎస్‌లో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడా ఎంపిక పోటీలు ఆదివారం కోలాహలంగా ప్రారంభమయ్యాయి. అండర్-14 బాలబాలికల విభాగంలో 100, 600 పరుగు పందెంతో పాటు అండర్-16 విభాగంలో 100, 400, 800, 2వేల మీటర్ల పరుగు పందెంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి తెలిపారు. అదే విధంగా అండర్-18 బాలబాలికల విభాగంలో 100, 400, 800, 1500, 5000 మీటర్స్‌తోపాటు అండర్-20 బాలికలకు 100, 400, 800, 1500, 5000, మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక పోటీల్లో 150 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు సారంగపాణి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 28న సూర్యపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు, టెక్నికల్ అఫిషియల్స్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

▶▶ మహబూబాబాద్ మండలం ఉత్తరతండాలో ఘటన



బోడ రమేష్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 21 : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి చెందిన ఘటన ఉత్తరతండాలో ఆదివారం చోటు చేసుకుంది. మానుకోట రూరల్ ఎస్సై దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరతండాకు బోడ కిషన్-కమ్లీ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. వారికున్న 2.20 ఎకరాల్లో వరిపంటను సాగు చేశారు. ఈ క్రమంలో వరిపంటకు నీరు పెట్టేందుకు వ్యవసాయ బావి వద్దకు తండ్రి బోడ కిషన్‌తో కలిసి కుమారుడు బోడ రమేష్(35) వెళ్లాడు. మోటారుకు లెవల్ ఆగడంలేదని పైపును కదిలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పైపుఊడి పక్కనే ఉన్న బావిలో పైపుతో సహా కుమారుడు రమేష్ పడ్డాడు. ఇది గమనించిన తండ్రి కిషన్ కొడుకును కాపాడుకునేందుకు తాను కట్టుకున్న ధోతిని విప్పి కొడుకుకు అందించే ప్రయత్నం చేసినప్పటికీ రమేష్‌కు ఈతరాకపోవడంతో బావిలో మునిగి మృతి చెందాడు. కన్న కొడుకు కళ్లముందే మృతి చెందడంతో కిషన్ బోరున విలపించాడు. మృతుడు రమేష్‌కు భార్య సరిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీపికరెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత ఉత్తరతండాకు చేరుకుని రమేష్ మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలి

▶▶ సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి నేత వెంకన్న

మహబూబాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఈ నెల 16న జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలని సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న అన్నారు. ఆయన పేరిట 'ఆంధ్రజ్యోతి' కార్యాలయానికి ఆదివారం పంపిన లేఖలో పలుఅంశాలను పేర్కొన్నారు. దేశంలో ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బీజేపీ, మోదీ, అమిత్‌షాలు ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో దండ కారణ్యంలోకి వేలాది సోల్జర్, బలగాలను దింపి అమాయక ఆదివాసీ బిడ్డలను నిర్బంధించి హింసిస్తూ, హత్యలు చేస్తున్నారన్నారు. మరోపక్క మావోయిస్టు సభ్యులను పార్టీ అంతర్గత సమాచారం కోసం చిత్రహింసలు పెట్టి కాల్చిచంపి బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తూ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్‌కౌం టర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారని ఆరోపించారు. హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవకారుడి కోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఇన్‌ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృథా చేస్తున్నారని చెప్పారు.

నిజంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటు పడాలనే తపన పాలక వర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, పేదలకు సంక్షేమ ఫలాలను అందించాలని, పేదల అభివృద్ధి ముఖ్యం కాదు.. కేవలం విప్లకారులని అంతం చేయడమే ముఖ్యమన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ధైద వెంకన్న చెప్పారు. 15 రోజుల్లో 70 మందిని ఎన్‌కౌంటర్ల పేరిట హత్య చేశామని అమిత్‌షా పత్రిక ముఖంగా ప్రకటించడం సమాజం గమనించాలన్నారు. దేశంలో ఇంత శాతం విద్య, ఇంత శాతం వైద్యం, ఇంత మందికి ఉద్యోగాలు కల్పించామని, పదినం వత్సరాల్లో చెప్పలేని మోదీ, అమిత్‌షాలు 70 మంది ఆదివాసీ బిడ్డల్ని హత్య చేశామని చెప్పడం సిగ్గు చేటన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వెంటనే ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ఉన్న పోలీస్ బలగాలను వెనక్కి రప్పించి, కూంబింగ్‌ను నిలిపివేయాలన్నారు. అమాయక ఆదివాసీ బిడ్డలను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేసిన పోలీసులకు శిక్షపడేలా సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయవిచారణ జరిపించాలన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లను అన్ని విప్లవశక్తులు, వామపక్షాలు, విద్యార్థి, యువజన, మహిళ, విద్యావేత్తలు, మేధావులు, కవులు, ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

▶▶ ఇరువురు మృతి



జస్వంత్ (ఫైల్)



మోహన్ (ఫైల్)

డోర్నకల్ (మహబూబాబాద్ జిల్లా), ఏప్రిల్ 21 : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన డోర్నకల్ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వెన్నారం గ్రామపంచాయతీ శివారు రామకుంటతండాకు చెందిన తేజావత్ జస్వంత్ నాయక్(23) బంధువు మంగీలాల్‌తో కలిసి డోర్నకల్‌నుంచి వెన్నారంకు వెళ్తున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లా కారేపల్లి... కాశీరాజుగూడెం ఆరేకోడు తండాకు చెందిన బానోత్ మోహన్(47) భార్య పార్వతి, కూతురు అనూషతో కలిసి ద్విచక్ర వాహనంపై డోర్నకల్ వైపు వస్తున్నారు. ఇండియన్ గ్యాస్ గోదాం వద్దకు రాగానే జస్వంత్ తన ద్విచక్ర వాహనం ముందు వెళ్తున్న ఓ వాహనం ఓవర్‌టేక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న బానోత్ మోహన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో జస్వంత్, మంగీలాల్, మోహన్‌లకు తీవ్ర గాయాలు కాగా, పార్వతి, అనూషలు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు వెంటనే 108 ద్వారా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే జస్వంత్ మృతి చెందినట్లు నిర్ధారించారు. బానోత్ మోహన్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగీలాల్ పరిస్థితి విషమంగా ఉండడంతో బంధువులు మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బానోత్ మోహన్ భార్య పార్వతి, కూమార్తె అనూష మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గురైన రెండు ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఓపెన్ వర్సిటీతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

▶▶ వర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ సమ్మయ్య



మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ సమ్మయ్య

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 21 : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి.సమ్మయ్య అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ స్టడీ సెంటర్ నేతృత్వంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆలువాల సంజీవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీడీ సమ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ స్టడీ సెంటర్ అందిస్తున్న కోర్సులను సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివి వృద్ధిలోకి వచ్చారని చెప్పారు. విద్యార్థులకు సపోర్టు సర్వీసెస్‌పై మార్గదర్శకం చేశారు. తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆలువాల సంజీవయ్య మాట్లాడుతూ.. ఓపెన్ ఎడ్యుకేషన్‌పై విద్యార్థులకు పలు సందేహాలను నివృత్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రవణ్‌కుమార్, సతీశ్, వేణుమాధవ్, కుమారస్వామి, నవ్య రాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని కొనే దమ్ము ఎవరికీ లేదు!



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కావ్య హిందువు కాదనే ప్రచారం ఎందుకు జరుగుతోంది.. అసలు వాస్తవం ఏమిటీ..?

కడియం శ్రీహరి : కావ్య నా కూతురు. నేను షెడ్యూల్ కులానికి చెందిన వ్యక్తిని. నా చదువులు, రాజకీయం మొత్తం ఎస్సీ వ్యక్తిగానే సాగింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తండ్రీ కులమే పిల్లలకు వర్తిస్తది. అది తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆమె స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద వివాహం చేసుకున్నది. ఈ యాక్ట్ ప్రకారం దంపతులు ఎవరి మతాన్ని వారు కొనసాగించుకోవచ్చు. సుప్రీం కోర్టు తీర్పుపై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలను అ యోమయానికి గురి చేస్తున్నారు. వందకు వందశాతం కడియం కావ్య షెడ్యూల్ కులానికి, హిందు మతానికి చెందిన మహిళ.

కాంగ్రెస్‌లో మీరు కొత్త.. మిగతా నేతల నుంచి ఎలాంటి సహకారం లభిస్తోంది..?

కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి సహకారం లభిస్తోంది. ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు కావ్య అభ్యర్థిత్వానికి పూర్తిగా మద్దతుగా నిలుస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాం గ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీగా ఓటింగ్ లభించింది. కార్యకర్తలు కూడా కావ్యను ఎంపీగా లోక్‌సభకు పంపించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. అందరి సహకారంతో కావ్య మంచి మెజార్టీతో గెలవబోతున్నారు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డాక్టర్ కడియం కావ్యను వరం గల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తరువాత వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టామ న్నారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నాం.చౌకబారు, దిగజారుడు విమర్శలు చేయవద్దన్నారు. కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. ఏనాడు కూడా అవినీతి కి, భూ కబ్జాలకు పాల్పడలేదని నా వ్యక్తిగ త్వాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచా రం చేస్తున్నారని తదితర అంశాలపై ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కడియం ప్రస్తావించారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది..? ఏలాంటి స్పందన వస్తోంది..?

కడియం శ్రీహరి : డాక్టర్ కడియం కావ్యను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన తరువాత వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టాం. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నాం. సోషల్ మీడియా సమావేశాలు, ప్రతీ రోజు ఉదయం వాకర్స్‌ను కలుసుకుంటున్నాం. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కూతురు రాజకీయ భవిష్యత్ కోసమే శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని బీఆర్ఎస్ అంటుంది కదా..?

కడియం శ్రీహరి : బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడానికి ప్రధాన కారణం పార్టీ సంస్థాగతంగా నిర్మాణం లేకపోవటం.. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవటమే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తరువాత కూడా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పార్టీ నిర్మాణం గురించి చెప్పిన పట్టించుకోకపోవటం, అలాగే కడియం కావ్యను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత బీఆర్ఎస్ నాయకులు ఎవరు కూడా సహకరించకపోవటం, ఒక్క నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించకపోవటంతో కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని వారు వ్యతిరేకిస్తున్నట్లుగా నేను అభిప్రాయపడ్డాను. వాస్తవంగా ఎవరు లేని పరిస్థితుల్లో కడియం కావ్యకు టికెట్ ఇచ్చారు. మొదటి అరూరి రమేష్‌కు టికెట్ ఇవ్వాలని అందరం సూచించాము. అయితే ఆయన టికెట్ నిరాకరించి వేరే పార్టీలోకి వెళ్లి పోయారు. సిట్టింగ్ ఎంపీ దయాకర్‌కు టికెట్ ఇచ్చే విషయంలో కేసీఆర్ ఎందుకో సుముఖంగా లేరు. తాటికొండ రాజయ్య అప్పటికే పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో ఎవరు లేని పరిస్థితుల్లో కావ్యకు టికెట్ ఇచ్చారు. అయితే వరగంల్ నేతల నుంచి సరైరా సహకారం లేకపోవటం వల్లే నిర్ణయం తీసుకోని బయటకు వెళ్లాల్సి వచ్చింది. పార్టీకి ద్రోహం చేయాలనే ఉద్దేశ్యంతో కాదు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : పార్టీ ఫండ్ తీసుకుని కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారనే ఆరోపణలపై మీరేమంటారు..?

కడియం శ్రీహరి : కేసీఆర్‌కు భక్తి ఎక్కువ.. దేవుడిపై నమ్మకం కూడా ఎక్కువ.. కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించి డబ్బులు కూడా ప్రచారం కోసం ఇచ్చామని ఆయన ప్రమాణం చేసి చెప్పినట్లైయితే అభ్యర్థిని విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. చౌకబారు, దిగజారుడు విమర్శలు చేయవద్దు. కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. ఏనాడు కూడా అవినీతికి పాల్పడ లేదు.. భూ కబ్జాలకు పాల్పడలేదు. దందాలు చేయలేదు. నా వ్యక్తిగతాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. ఏ ఆధారం ఉన్నా బయట పెట్టండని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేస్తున్నాను. నా సవాల్‌ను స్వీకరించకపోతే బీఆర్ఎస్ చేసే విమర్శలు నిరాధారమైనవని ప్రజలు భావిస్తారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కూతురిని నాన్న గెలిపిస్తాడా..?

కడియం శ్రీహరి : కూతురిని నాన్న గెలిపించటం కాదు. కూతురిని ప్రజలు గెలిపించాలి. ప్రజల ఆశీర్వాదం ఉండాలి. కూతురికి నాన్న ఆశీర్వాదం ఉంటుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కడియం శ్రీహరి గురించి ప్రజలకు పూర్తిగా తెలుసు. ఏనాడు భూకబ్జాలకు పాల్పడలేదు. ఏ రకమైన అవినీతికి పాల్పడలేదు. కాంట్రాక్టులు తీసుకోలేదు. నాపై తీవ్రస్థాయిలో విరుచుకపడుతున్న బీఆర్ఎస్ నాయకులు అక్కసుతో, అసహనంతో మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. నేను ప్రత్యేకంగా దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సవాల్ విసురుతున్నాను. నేనే ఏ రకంగా అవినీతికి పాల్పడ్డట్లు, భూకబ్జాలు, కాంట్రాక్టులు తీసుకున్నట్లు ఏమైనా ఆధారాలు ఉంటే బయట పెట్టండి. నేను ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజకీయాల నుంచి తప్పుకుంటాను. దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారో.. మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీ తెచ్చుకున్నారో ఆధారాలతో చూపిస్తా.. వారు రాజకీయాల నుంచి తప్పుకుంటారా.. నిజంగా నైతికత ఉంటే నా సవాల్‌ను వారు స్వీకరించాలి.. లేదంటే పనికి మాలిన విమర్శలు మానుకోవాలి.

కొరడా ఝుళిపిస్తున్న బల్దియా కమిషనర్

▶▶ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజు నోటీసులు

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 21 : గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై కొరడా ఝుళిపిస్తున్నారు. బల్దియాలో విధుల్లో చేరినప్పటి నుంచి ప్రతీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ గతంలో మాదిరిగా విధులు నిర్వర్తిస్తే చెల్లదని హెచ్చరిస్తున్నారు. ఇటీవల బాలసముద్రంలోని వెహికిల్ షెడ్ నుంచి డీజీల్ చోరీకి పాల్పడిన ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేశారు. అక్కడి అధికారులను సైతం హెచ్చరిస్తూ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే దొంగతనాలు జరుగుతున్నాయని, ఇకపై ఏదైనా తప్పు జరిగితే అధికా రులదే బాధ్యత అని హెచ్చరిస్తూ మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. తాజాగా శనివారం నగరంలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా కమిషనర్ శానిటేషన్ ప్రధాన అధికారి డాక్టర్ మల్లం రాజేశ్‌తో కలిసి కాశిబుగ్గ 14వ డివిజన్‌లో పర్యటించారు. ఈ క్రమంలో కమిషన్‌కు చెత్తా, చెదారంలో కూడిన డ్రైనేజీ కనిపించింది. మునిసిపల్ సిబ్బంది ఇటువైపు కూడా చూడడం లేదని, రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేయడం లేదని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత శానిటరి ఇన్‌స్పెక్టర్ ఇశ్రం శ్రీనును పిలిపించి మందలించింది. కమిషనర్ కార్యాలయం నుంచి ఆదివారం సాయంత్రం షోకాజు నోటీసు (మెమో) జారీ చేస్తూ ఉత్తర్వులు అందించారు. జరిగిన తప్పుకు వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరినట్టు తెలిసింది.

చైల్డ్‌లైన్‌కు ఇద్దరు బాలికల అప్పగింత

గిర్మాజిపేట, ఏప్రిల్ 21 : తల్లి వదిలేసి వెళ్లిన ఇద్దరు బాలికలను వరంగల్ ఆర్‌పీఎఫ్ సిబ్బంది చైల్డ్‌లైన్‌కు అప్పగించిన సంఘటన వరంగల్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. ఆదివారం వరంగల్ ఆర్‌పీఎఫ్ సీఐ టీఎస్ఆర్ కృష్ణ విలేఖరులకు తెలిపిన ప్రకారం. శనివారం రాత్రి వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్ ఎస్సై ఎస్.కె.సుభాని, మహిళా కానిస్టేబుల్ కుమారి నీలం మింజి విధి నిర్వహణలో భాగంగా రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టింది. మొదటి ప్లాట్‌ఫాం వైపు ఉన్న టికెట్ బుకింగ్ కార్యాలయం వద్ద రాత్రి 10.15 గంటల సమయంలో అనుమానాస్పదంగా తొమ్మిది, ఏడు సంవత్సరాల వయస్సు కలిగిన ఇద్దరు బాలికలు ఎస్సై, మహిళా కానిస్టేబుల్‌లకు కనిపించారు. వారి దగ్గరకు వెళ్లి అడుగగా వచ్చిరాని తెలుగులో తమను తల్లి వదిలేసి వెళ్లిపోయిందని, తమది కర్నాటక హుబ్లీ అని చెప్పారు. వెంటనే చిన్నారులను వరంగల్ ఆర్‌పీఎఫ్ ఠానాకు తరలించి చైల్డ్‌లైన్ 1098కు సమాచారమిచ్చి, చిన్నారులకు భోజనం, బిస్కెట్లు అందచేసినట్లు సీఐ తెలిపారు. పిల్లలతో మాట్లాడితే తల్లితో కలిసి నెల రోజుల క్రితం వరంగల్‌లోని అంకుల్ ఇంటికి వచ్చా మని, శనివారం తల్లి తమను రైల్వేస్టేషన్‌లో వదిలివెళ్లినట్లు చెప్పారని సీఐ తెలిపారు. అనంతరం చైల్డ్‌లైన్ ప్రతినిధి మౌనికకు ఇద్దరు చిన్నారులను అప్పగించగా హనుకొండలోని ప్రభుత్వ బాలసదనంలో చేర్పినట్లు సీఐ తెలిపారు.

కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టిన మోదీ

▶▶ సమన్యాయం జరగాలంటే రాహుల్ ప్రధాని కావాలి

▶▶ పార్టీ సోషల్ మీడియా సెల్ కీలక పాత్ర పోషించాలి

▶▶ కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

హనుమకొండ సిటీ/వర్ధన్నపేట, ఏప్రిల్ 21: బడా బాబుల కార్పొరేట్ సంస్థలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని తాకట్టు పెట్టాడని వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు కడియం కావ్య ఆరోపించారు. ఆదివారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా సమావేశం జరిగింది. టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ముస్తాక్ నేహాల్, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ముఖ్య నేతలతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్ల మోదీ పాలనలో దేశంలో అరాచకాలు, మత విద్వేషాలు పెరిగాయే తప్ప ప్రజాసంక్షేమం, దేశాభివృద్ధి జరగలేదన్నారు.

రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ద్వారానే దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కావ్య అన్నారు. రాహుల్‌ను ప్రధానమంత్రిగా చేసుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. బీజేపీ ప్రచారం చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సెల్ కీలక పాత్ర పోషించాలని కావ్య సూచించారు.

సోషల్ మీడియా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు.



హనుమకొండ జేఎన్ స్టేడియంలో బాక్సింగ్ క్రీడాకారులతో కడియం కావ్య

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తోడ్పడ్డాయన్నారు. మేనిఫెస్టోను యువతకు చేరవేస్తే మంచి ఫలితాలు ఉంటాయని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సూచించారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన నాయిని, కడియం కావ్య

సమావేశం అనంతరం డీసీసీ భవన్ ఎదుట లోక్‌సభ ఎన్నికల ప్రచార రథాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి కడియం కావ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టీపీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ మోజెస్ ఆనంద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళా యాదవ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, ఇనుగాల రాంప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

అరూరి ధన బలంతో విర్రవీగుతున్నాడు..

వర్ధన్నపేట సమావేశంలో కడియం కావ్య

బీజేపీ లోక్‌సభ అభ్యర్థి, మాజీఎమ్మెల్యే అరూరి రమేశ్ ధన బలంలో విర్రవీగుతున్నాడని కడియం కావ్య విమర్శించారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ సమావేశం జరిగింది. వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నసమావేశాన్ని ఉద్దేశించి కడియం కావ్య మాట్లాడారు. భూకబ్జాలు చేసి అరూరి రమేశ్ ప్రజాభిమానాన్ని కోల్పోయాడని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు మరోసారి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌కు రాక, సభ నిర్వహణ, నియోజకవర్గం నుంచి శ్రేణుల తరలింపు, ఏర్పాట్లు తదితర అంశాలను ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు చర్చించారు.

అలాగే ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ ప్రచారంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్‌లో ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, నాగరాజుతో పాటు పార్టీ ముఖ్య నేతలతో కలిసి వాకర్స్, క్రీడాకారులను కడియం కావ్య కలిసి పలకరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. స్టేడియంలో క్రికెట్ ఆడారు. బాక్సింగ్ గ్లౌజ్ ధరించి పంచ్‌లిచ్చారు. ఇలా ప్రతి ఒక్క క్రీడాకారుడిని కలిసి పరిచయం చేసుకుంటూ ప్రచారంతో సందడి చేశారు.

నేటి నుంచి పుష్‌పుల్ రైలు రద్దు

▶▶ మే 26 వరకు నిలిపివేత..

▶▶ 28 నుంచి మే 22 వరకు కృష్ణ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు

గిర్మాజిపేట, ఏప్రిల్ 21 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలో సోమవారం నుంచి వచ్చే నెల 26 వరకు చేపట్టిన రోలింగ్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ మీదుగా సికింద్రాబాద్, డోర్నకల్‌కు నడిచే పుష్‌పుల్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. అలాగే వరంగల్-ఆదిలాబాద్, తిరుపతి వెళ్లు కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 28 నుంచి వచ్చే నెల 22 వరకు వరంగల్‌కు రాకుండా దారిమళ్లిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. రైళ్ల పూర్తి, పాక్షిక రద్దు, దారి మళ్లింపులను దృష్టిలో పెట్టుకుని ప్రయాణాలను చేయాలని దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులను కోరింది. ప్రస్తుతం ప్రతీ రోజు ఉదయం 9 గంటలకు సికిందరాబాద్ నుంచి వరంగల్(07462)కు వచ్చి తిరిగి మధ్యాహ్నం 1.45 గంటలకు వరంగల్ నుంచి హైదరాబాద్(07263) వెళ్లే పుష్‌పుల్ రైళ్లను సోమవారం నుంచి మే 26వ తేదీ వరకు పూర్తిగా రద్దు చేశారు. అలాగే ప్రతీ రోజు ఉదయం 6.30 గంటలకు వరంగల్‌లో బయలుదేరే కాజీపేట-డోర్నకల్ ప్యాసింజర్(07753), రాత్రి డోర్నకల్ నుంచి వరంగల్ మీదుగా కాజీపేట(07754)కు వచ్చే డోర్నకల్-కాజీపేట ప్యాసింజర్ పూర్తిగా రద్దు చేశారు. ప్రతి రోజు నడిచే డోర్నకల్-విజయవాడ(07755), విజయవాడ-డోర్నకల్(07756) ప్యాసింజర్ రైళ్లను కూడా ఈ నెల 29 నుంచి మే 22వ తేదీ వరకు పూర్తిగా రద్దు చేశారు.

28 నుంచి వరంగల్‌కు రాని కృష్ణ ఎక్స్‌ప్రెస్

ఈ నెల 28 నుంచి మే 10, మే 15 నుంచి మే 22వ తేదీ వరకు కృష్ణ ఎక్స్‌ప్రెస్ వరంగల్‌కు రాదు. వరంగల్ మీదుగా ఆదిలాబాద్-తిరుపతి మధ్య నడుస్తున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 28 నుంచి మే 10 వరకు, మే 15 నుంచి 22 వరకు వరంగల్ రాకుండా దారిమళ్లించారు. 28 నుంచి మే 9 వరకు, మే 15 నుంచి మే 21 వరకు ఆదిలాబాద్ నుంచి తిరుపతి వెళ్లు కృష్ణ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి పగిడిపల్లి, గుంటూరు, తెనాలి, గూడూరు మీదుగా తిరుపతి చేరుకుంటుంది. ఈనెల 29 నుంచి మే10, మే 16 నుంచి మే 22 వరకు తిరుపతి నుంచి కృష్ణ ఎక్స్‌ప్రెస్ గూడూరు, తెనాలి, గుంటూరు, పగిడిపల్లి మీదుగా సికింద్రాబాద్ చేరుకుని ఆదిలాబాద్ వెళ్తుందని అధికారులు తెలిపారు. మే 3, 4 తేదీల్లో సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట-సికింద్రాబాద్ మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే శాఖ పేర్కొంది.

గంజాయితో పట్టుబడిన యువకులు

▶▶ వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 21: గంజాయి సేవిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన నలుగురు యువకులను అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పద్మాక్షికాలనీ శ్మశానవాటికలో యువకులు గంజాయి సేవిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో శనివారం మధ్యాహ్నం ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లారు. ఆసమయంలో ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన జంగం వంశీకృష్ణ, చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామానికి చెందిన అరూరి వంశీ, పద్మాక్షికాలనీ ఆనంద్‌నగర్‌కు చెందిన ఐత శివ, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన బుగ్గ నవీన్‌లు గంజాయి సేవిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నిందితుల నుంచి సుమారు రూ.30వేల విలువ చేసే 2 కిలోల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ వై.సతీష్, ఎస్సైలు శ్రీనివాస్, పరుశురాములు, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, అశోక్, కానిస్టేబుల్ కిరణ్‌ను ఏసీపీ అభినందించారు.

వ్యవసాయ కోర్సులకు 'ఐకార్' నోటిఫికేషన్ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఏప్రిల్ 21 : వ్యవసాయ సంబంధిత పీజీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఆలిండి యా ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ఫర్ అడ్మిషన్(ఐకార్ ఏఐఈఈఏ పీజీ) 2024 నోటిఫికేష న్ ఇటీవల విడుదల చేసింది. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహిస్తోంది. పరీక్షల్లో సాధించిన ప్రతిభ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల్లో ప్రత్యేకించిన సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారు.

విభాగాల కోర్సులు

ప్లాంట్ బయోటెక్నాలజీ, ప్లాంట్‌సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఎంటమాలజీ అండ్ నెమటాలజీ, ఆగ్రోనమీ, సోషల్ సైన్సెస్, స్టాటికల్ సైన్సెస్, హార్టికల్చర్, ఫారెస్ట్రీ, కమ్యూనిటీ సైన్స్ యానిమల్ బయోటెక్నాలజీ, వెటర్నరీ సైన్స్, యానిమల్ సైన్సెస్, ఫిషరీస్ సైన్స్, డైయిరీ సైన్స్, డైయిరీ టెక్నాలజీ, అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్, వాటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ.

అర్హత

సంబంధిత విభాగంలో బీఎస్సీ, బీటెక్, బీవీఎస్సీ, బీఎఫ్ఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మే 11 వరకు దరఖాస్తులు చేసుకోవాలి. పరీక్ష జూన్ 29న నిర్వహిస్తారు. హైదరాబాద్/సికింద్రాబాద్/రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్‌లో పరీక్ష కేంద్రాలున్నాయి. పూర్తి వివరాలకు www.exams.nta.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలి.

కదిలొచ్చిన గోదావరి జలాలు

- దేవాదుల లిఫ్ట్‌లో కొడిశలకుంట వద్ద ఎయిర్ వాల్వ్
- వర్షాభావ పరిస్థితుల్లో 15 గ్రామాలకు ప్రయోజనం
- పెరగనున్న భూగర్భ జలాలు
- నెల క్రితం నీటిని విడుదల చేసిన మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 21: ఆ గ్రామాలకు గోదావరి తరలి వచ్చింది. కన్నీటి' కష్టాలను తీర్చేందుకు కదిలివచ్చింది. దీంతో 15గ్రామాల రైతాంగానికి ఊరట లభించింది. దేవాదుల ఎత్తిపోతల పథకం విస్తరణలో భాగంగా రామప్ప-పాకాల పైప్‌లైన్ మధ్యలో ములుగు మండలం కొడిశలకుంట వద్ద ఎయిర్ వాల్వ్ ఏర్పాటు చేసి స్థానిక చెరువుల్లోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఫలితంగా రైతుల సాగునీటి గోస కడతేరే రోజులు వచ్చాయి.

ఎన్నో ఏళ్ల నిరీక్షణ


కొడిశలకుంట, గుర్తూరుతండా, రామచంద్రాపురం, దేవనగర్, భూపాల్‌నగర్, తదితర 15గ్రామాల ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. చెరువులు, బోర్లను ఆధారం చేసుకొని వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు సాగుచేస్తున్నారు. ఏడాది పొడవునా ఇక్కడ ఏదో ఒక పంట సాగవుతూనే ఉంటుంది. వర్షాలు వెనకాముందయితే పంటలు దెబ్బతింటున్నాయి. బోర్లలో నీరు అడుగంటిపోతుండగా చెరువులు ఎండిపోతున్నాయి. దీంతో తడారిన పంటలు చేతికి వచ్చే దశలో మెడలు వాల్చుతున్నాయి. సాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని రైతులు గత కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకుంటూనే ఉన్నారు. ఎస్సారెస్పీ ఉప కాల్వలు ఉన్నప్పటికీ నీటి విడుదల లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

వరప్రదాయినిగా దేవాదుల లిఫ్ట్

రైతులకు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భారీ ఊరటనిచ్చింది.


లిఫ్ట్ నుంచి విడుదలవుతున్న జలాలు

రామప్ప-పాకాల పైప్‌లైన్‌లో కొడిశలకుంట వద్ద ఎయిర్‌వాల్వ్‌ను ఏర్పాటు చేశారు. అయితే గడిచిన నాలుగేళ్లలో ఈ వాల్వ్ ద్వారా స్థానిక చెరువుల్లోకి నీటిని విడుదల చేయలేదు. ఇందుకు గత ప్రభుత్వ పెద్దలు, అధికారులు అనేక కారణాలు చెప్పారు. కానీ, ఎయిర్ వాల్వ్‌ను ఓపెన్‌చేయాలని అన్నదాతలు కోరుతూనే ఉన్నారు. అనేక సందర్భాలలో అప్పటి ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా ఆమె సంబంధిత అధికారులు, మంత్రులకు విన్నవించినా స్పందన రాలేదు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరగా సీతక్క మంత్రి అయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అశేష రైతాంగం సమక్షంలో మార్చి 10న సీతక్క స్వయంగా ఎయిర్ వాల్వ్‌ను ఓపెన్‌చేసి నీటిని


కొడిశలకుంట వద్ద ఏర్పాటు చేసిన ఎయిర్ వాల్వ్

విడుదల చేశారు. దీంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

గొలుసుకట్టు ద్వారా...

ఆనాటి కాకతీయ రాజులు అమలుచేసిన 'గొలుసుకట్టు' టెక్నాలజీని అనుసరిస్తూ నీటి సరఫరా జరుగుతోంది. చెరువు లేదా జలాశయం నిండి మత్తడి దునికితే ఆ మిగులు జలాలన్నీ గ్రావిటీ ద్వారా మరో చెరువులోకి వెళ్లే విధంగా జిల్లాలోని నీటి ఆవాసాలన్నీ డిజైన్ చేయబడ్డాయి. ఇదే రీతిన కొడిశలకుంట వద్ద ఎయిర్ వాల్వ్ ద్వారా విడుదల చేసిన జలాలు పైప్‌లైన్, కాల్వల అవసరం లేకుండా గ్రావిటీ ద్వారా చెలకలవెంట పారుతూ చెరువుల్లోకి చేరుతున్నారు. ప్రయోగాత్మకంగా ఓపెన్ చేసిన ఎయిర్ వాల్వ్ ద్వారా ప్రస్తుత యాసంగిలో సాగైన సుమారు వెయ్యెకరాల వరి, మొక్క జొన్నకు జీవిగంజి పోసినట్లయ్యింది. ఇదే రీతిన రాబోయే రోజుల్లో కూడా నీటిని విడుదల చేస్తే సుమారు 1500 ఎకరాల ఆయక ట్టును స్థిరీకరించే అవకాశం కలుగు తుంది. దీంతో పాటు భూగ ర్భజలాలు భారీగా పెరిగే అవకాశాలూ ఉన్నాయి.

బోర్లకు జీవం వస్తుంది..



వేసవి కాలంలో బోరుబావులన్నీ అడుగంటిపోయేవి. లోతు నున్న కొద్దిపాటి నీటిని పంపింగ్ చేస్తుంటే ఒత్తిడి ఎక్కువై మోటార్లు కాలిపోయేవి. కానీ, దేవాదుల నీరు రావడం వల్లత భూగ ర్భజలాలు పెరుగుతాయి. బోర్లలో నీరు ఉబికి వస్తుందనే ఆశ కలిగింది.

\- బొక్క మహేందర్, నిమ్మనగర్

ధైర్యం వచ్చింది..



ప్రతి ఏటా యాసంగిలో సాగుపై రైతుల్లో కొన్ని అనుమానాలుండేవి. బోర్లు, చెరువుల్లో నీరు సరిపోకుంటే పరిస్థితి ఏమిటనే భయం ఉండేది. కొడిశలకుంట దగ్గర ఎయిర్‌వాల్వ్ ఏర్పాటుతో ధైర్యం వచ్చింది.

\- నల్లాల వెంకటనర్సింహారెడ్డి, రామచంద్రాపురం

పారిశుధ్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

జీపీఎంఈఎఫ్ వ్యవస్థాపక కోఆర్డినేటర్ నర్సయ్య


మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

గోవిందరావుపేట, ఏప్రిల్ 21: గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని మహాజన పారి శుధ్య కార్మికులు, ఉద్యోగుల సమాఖ్య (జీపీఎంఈఎఫ్) వ్యవస్థాపక కోఆర్డినేటర్ నెమలి నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు ఎలమర్తి అలెగ్జాండర్ కుమారుడు ఆదివారం క్షయవ్యాధితో మరణించగా ఆయన భౌతికకాయాన్ని నర్సయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసం దర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పారిశుధ్య నిర్వహణలో తలమునకలై వివిధరకాల వ్యాధులతో బాధపడుతున్నారని, వారికి మూడునెలలకొకసారి ప్రభుత్వ మెడికల్ యూనివర్సిటీ స్థాయి వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స అందించేవి ధంగా కార్యాచరణ చేయాలన్నారు. పారిశుధ్య కార్మిక కుటుంబాలకు జీవితబీమా పథ కాన్ని ప్రవేశపెట్టి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల ఇన్‌చార్జి దూస సతీష్, దొంగరి ఉప్పలయ్య, నర్సమ్మ, శివప్రసాద్, సంజీ వరెడ్డి, ఎర్ర శ్రీకాంత్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి

కాటారం, ఏప్రిల్ 21: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్‌లో ఈ నెల 22న మంద కృష్ణమాదిగ నేతృత్వంలో నిర్వహించే పార్లమెంట్ నియోజకవర్గస్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. మాదిగలు, ఉప కులాల ప్రజలకు మంద కృష్ణ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. మూడు పార్లమెంట్ స్థానాల్లో ఒకదాన్ని కూడా మాదిగలకు కేటాయించకుండా మోసం చేసిన కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి మాదిగ జాతిని సన్నద్ధం చేయడానికి ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 21: ములుగు మండలం జాకారం సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవ నాన్ని ఆదివారం జిల్లా అధ్య క్షుడు వేములపల్లి రాజు ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు పట్టణంలో లారీ ఓనర్లకు లారీలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి సమస్యలు తలె త్తకుండా సొంత స్థలం ఏర్పాటు చేసుకుని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కోనేరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజాపాషా, జనరల్ సెక్రటరీ సుంకర రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మా చారి, సభ్యులు సయ్యద్ కుత్బోద్దీన్, బద్దం దామోదర్‌రెడ్డి, హరికృష్ణ, కరుణాకర్, కోడె రాంబాబు, తుమ్మ సంజీవరెడ్డి, వెంకటరెడ్డి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

చిట్యాల, ఏప్రిల్ 21: గురుకుల సంక్షేమ పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక గురుకుల పాఠశాల కేంద్రంలో 459 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 429 మంది రాశారని ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పరీక కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఈపీ ఆపరేటర్‌కు అస్వస్థత

సింగరేణి ఆస్పత్రికి తరలింపు

కాకతీయఖని, ఏప్రిల్ 21: సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని ఓసీ-3లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కార్మికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత శుక్రవారం రాత్రి షిఫ్ట్‌లో ఈపీ ఆపరేటర్ సురేందర్ విధులు నిర్వహిస్తున్నాడు. కొండంపల్లి డంప్‌యార్డ్ నుంచి ఓసీ-3 క్రషర్‌కు 35 కెపాసిటీ డంపర్‌తో బొగ్గు తరలిస్తున్న క్రమంలో డంపర్ క్యాబిన్‌లోకి బొగ్గు పొగ కమ్ముకుంది. దీంతో సురేందర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతడిని అంబులెన్స్ సహాయంతో ఏరియా సింగరేణి ఆస్పత్రికి తరలించారు. సురేందర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తోటి కార్మికులు పేర్కొన్నారు. సింగరేణి అధికారులు కార్మికుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఫైర్‌కోల్‌పై వాటర్ స్ప్రే చేయక పోవడంతో బొగ్గు నుంచి వచ్చిన పొగ వల్ల ఆపరేటర్లు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని తెలిపారు. డంపర్‌లో ఏసీ పెట్టలేదని, కాలంచెల్లిన వాహనాలతో పనులు చేయిస్తున్నారని అంటున్నారు.

నాసిరకంగా రామన్నగూడెం ప్రధాన రహదారి

వెట్ మిక్స్ కంకరను పోసి వదిలేసిన కాంట్రాక్టర్లు

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 21 : ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, రాంనగర్ ప్రధాన రహదారిపై ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్లు పనులను నాసిరకంగా చేప డుతున్నారు. దీంతో వాహనదారులు అవస్థలు తప్పడంలేదు. గతే డాది ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం, రాంనగర్ మీదుగా మంగ పేట మండలం కమలాపురం వరకు రూ. 6.35 కోట్ల అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. పనుల పర్యవేక్షణ బాధ్యతలను పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ విభా గానికి గత కొన్ని నెలల క్రితం అప్పగించారు. అప్పటికే ఉన్న పాత బీటీ రోడ్డును తొలగించి రోడ్డును చదును చేశారు. అంతేకాకుండా వెట్ మిక్స్ కంకరను పోసి యంత్రాలతో రోలింగ్ చేశారు. ఆ తర్వాత దీనిపై తారు వేయాల్సి ఉండగా గుత్తేదారు బిల్లులు రావడం లేదని చేతులెత్తేశారు. దాంతో వెట్ మిక్స్ పోసి రెండు నెలలు గడిచినా..


నాసిరకంగా ఉన్న రామన్నగూడెం- రాంనగర్ ప్రధాన రహదారి

ఇప్పటి వరకు తారు వేయకపోవడంతో రోడ్డంతా ధ్వంసమవుతోంది. ఈ మార్గం గుండా ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో పాటు ఆటోలు, ఇతర వాహనాలు నిత్యం తిరుగుతుండడంతో కంకర, దుమ్ము లేచి ప్రయాణికులకు ఈ రోడ్డు ప్రమాదకరంగా మారింది. కాగా, ఇప్పటి కైనా పంచాయతీ రాజ్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో శాశ్వత రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని రామన్నగూడెం, రాంనగర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భద్రకాళికి ప్రత్యేక పూజలు


- అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు రిజిస్ట్రార్



వరంగల్ కల్చరల్, ఏప్రిల్ 21: చారిత్రక భద్రకాళి అమ్మవారి దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తుల రాక కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ప్రొటోకాల్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.

నగదు స్వాధీనం

పరకాల, ఏప్రిల్ 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరకాల పోలీసుల నిర్వహించిన వాహన తని ఖీల్లో సుమారు రూ. 2,08,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పరకాల పోలీసులు తెలిపారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎంఆర్ రెడ్డి కాలేజ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం గాంధీనగర్‌కు చెందిన రావుల అవినాష్ వద్ద రూ. 1,50,000, పెంట చిరంజీవి వద్ద రూ. 58700 లభించినట్లు పేర్కొన్నారు. పరకాల నుంచి ఘనపూర్ మండలానికి టాటా ఇంట్రాలో వెళ తుండగా తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు లభించడంతో సీజ్ చేసి మొత్తం రూ. 2,08,700 నగదును పరకాల ఏఆర్‌ఓకు అప్పగించినట్లు తెలిపారు.



WANTED TEACHERS

★ SRY CONCEPT SCHOOL, Kareemabad. (Nursery to 7th) to Teach all Subjects. Well Experience and English Fluence. Cont : 6304051160

AJW-5874

WANTED

★ Wanted PRO's for Degree College Admissions (22 Years Experience College). Contact : 8121554649

AJW-14229

WANTED

★ హన్మకొండ, వరంగల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగా కావలెను. వెంటనే సంప్రదించండి సెల్ : 9000463426

AJW-188028

WANTED

★ Wanted Computer Operator, Quali : Computer Diploma, Computer and aplication, Copa I.T.I. & Electrician Instructor Quali : Diploma & DEEE. I.T.I, C.T.I Apprentice Pass, I.T.I Apprentice. Cont : Vignan Pvt. I.T.I. Cell : 9963131316

AJW-188026

కావలెను

★ వరంగల్ లోని హేమ హ్యుండాయ్ నందు పనిచేయుటకు ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కనీసం 2 సం॥ల అనుభవం కలిగి ఉండాలి. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటీవ్స్ పొందవచ్చు. ఆసక్తిగలవారు ఏప్రిల్ 22, 23 తేదీల్లో (11-00 am to 2-00 pm) ఇంటర్వ్యూకు హాజరవ్వండి. పూర్తి వివరాలకోసం సంప్రదించండి సెల్ : 8008204442, 9154921943

AJW-14230

EDUCATION

★ ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పి.జి 90 రోజుల్లో 100% పాస్ గ్యారంటీ ఫైన్‌తో అడ్మిషన్ కలదు. ఫెయిలై ఉంటే రికౌంటింగ్ ద్వారా పాస్ సౌకర్యం సంప్ర: 8019383310

AJH-002194

వ్యవసాయ భూమి అమ్మబడును

★ ముల్కలగూడెం గ్రామం ఐనోలి మండలంలో 4.20 గుంటల వ్యవసాయ భూమి HNK బస్టాండ్ నుండి 20 కి.మీ. దూరం ఒక బావి, 2 బోర్లు గల భూమి అమ్మబడును. 1 ఎకరం 60 లక్షలు. సంప్ర॥ 8125863251

AJW 188025

PLOT FOR SALE

★ హసన్‌పర్తి సర్వే నెంబర్ 319లో గల 1 ఎకరం 26 గుంటల భూమి హసన్‌పర్తి - హుజురాబాద్ హైవే రోడ్‌కి ఆనుకొని ఉన్నది, సీతంపేట్ క్రాస్ రోడ్ వద్ద గల భూమి అమ్మబడును. సంప్ర॥ 9849848668

AJW-188061

VEHICLE FOR SALE

★ 132000 KM తిరిగిన బొలెరో 2018 BS IV గూడ్స్ - 1.5 టన్ పికప్ మంచి కండీషన్‌లో ఉన్నది అమ్మకానికి కలదు. సంప్ర॥ 9032111600

AJW-159770

TATA ACE FOR SALE

★ మోడల్ - 05/2011, మంచి కండీషన్‌లో ఉన్న TATA ACE వ్యాన్ నెం. AP 29 V6049 గలది అమ్మబడును. సంప్ర॥ 9849848668

AJW-188061

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.7989775119

AJH-002350

సాయిదుర్గా వాటర్ ప్రూఫింగ్

★ వర్షాకాలంలో మీ బిల్డింగ్‌లోని ఏటువంటి లీకేజీ సమస్యలు అయినా అనుభవం గల వర్కర్స్‌తో కెమికల్ టెక్నాలజీ ద్వారా 100% గ్యారెంటీతో అరికట్టబడును ఫోన్: 87122 29685

AJH-55

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

అమెరికాలో రోడ్డు ప్రమాదం

స్టేషన్‌ఘన్‌పూర్ యువకుడి మృతి

బీటెక్ చదువు కోసం అమెరికా వెళ్లిన గౌతమ్


పార్శి గౌతమ్ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 21: స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని శివునిపల్లి పట్టణానికి చెందిన యువకుడు పార్శి గౌతమ్ (19) శనివారం అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వ్యాపారి పార్శి కమల్‌కుమార్-పద్మ దంపతుల కుమారుడు గౌతమ్ ఇంటర్ పూర్తి కాగానే బీటెక్ చదివేందుకు ఏడాదిన్నర క్రితం అమెరికాలోని అరిజోనా రాష్ట్రానికి వెళ్లాడు. ప్రస్తుతం బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం వీకెండ్ కావడంతో స్నేహితులతో కలిసి జలపాతం చూసేందుకు వెళ్లాడు. తిరిగి అరిజోనాలో తాను నివాసం ఉంటున్న ఇంటికి వెళుతున్న క్రమంలో వెనుకాల నుంచి వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో కారు వెనుక సీట్లో కూర్చున్న గౌతమ్‌తో పాటు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన ముక్క నివేష్ అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందారు. అరిజోనా పోలీసులు గౌతమ్ తండ్రి పార్శి కమల్‌కుమార్‌కు సమాచారం అందించారు. కాగా గౌతమ్ మృతదేహం అమెరికా నుంచి శివునిపల్లి పట్టణానికి రావడానికి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని సమాచారం.

ఎవరా నాయకుడు..?!

(5వ పేజీ తరువాయి)

రంగ ప్రవేశం చేశారు కాబట్టే అధికారులు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి.

కబ్జా కోరల్లో మరికొన్ని భూములు

జిల్లాగా భూపాలపల్లి ఆవిర్భవించడం, ఇక్కడ జెన్‌కో, సింగరేణి సంస్థలు ఏర్పాటు కావడంతో ఇక్కడి భూములకు రెక్కలు వచ్చాయి. దీంతో ఈ ప్రాంతంపై బడా నేతల కన్నుపడింది. అప్పటి ఎమ్మెల్యేతోపాటు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు కూడా ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అయితే.. 106.34 ఎకరాల అటవీ శాఖ భూమితో పాటు మంజూర్‌నగర్ సమీపంలోని చెరువు శిఖం భూములు కూడా కబ్జాకు గురయ్యాయి. కొన్నింట్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయ నిర్మాణం కూడా జరిగాయి. మరికొన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోయినట్లు పలువురు స్థానికులు చెబుతున్నారు. ఈ తతంగమంతా జిల్లా స్థాయి ఉన్నతాధికారుల సహకారంతోనే జరగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నిఘా సంస్థలు ఆరా తీస్తేనే మరికొన్ని అక్రమాలు బయటపడతాయని చెబుతున్నారు.

ఇంటెలిజెన్స్ ఆరా!

భూపాలపల్లిలో జరుగుతున్న భూఆక్రమణలకు పాల్పడ్డ ఆ బీఆర్‌ఎస్ నేత ఎవరనే విషయంపై ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. అప్పుడున్న పరిస్థితులు ఏమిటి.. భూపాలపల్లిలో పనిచేసిన అధికారులు ఎవరు? అనే అంశాలను విచారిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా నివేదికలు తయారు చేసి దాఖలాలు చేసిన ఆ అధికారులపై కూడా కొరడా ఝుళిపించేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీకి బైలెల్లిన గడ్డం సమ్మయ్య

నేడు పద్మశ్రీ పురస్కారం అందించనున్న రాష్ట్రపతి

దేవరుప్పుల(జనగామ), ఏప్రిల్ 21 : చిందుయక్షగాన కళాకారుడు, కళారత్న, హంస అవార్డు గ్రహీత, పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన గడ్డం సమ్మయ్య తన కుటుంబసభ్యులతో ఆదివారం ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. సోమవారం సాయంత్రం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుంటారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక ప్రదర్శనలు ఇచ్చానన్నారు. 1990 నుంచి జనగామ జిల్లా ఏర్పడేంత వరకు వివిధ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు అక్షరాస్యత వంటి అనేక కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చాన న్నారు. దూరదర్శన్, ఆలిం డియా రేడియోతో పాటు మధ్యప్రదేశ్, భిలై, చెన్నై, కర్ణాటక, తంజా వూరు, మధురై, హంపి, బెంగళూరు. సోలాపూర్, ఢిల్లీలోని బీదర్, హర్యానా, అయోధ్యలో కూడా ప్రదర్శనలు ఇచ్చానన్నారు. పేదరికంలో జన్మించిన తాను ఎన్నో ఒడుదొడుకులను అధిగమించి కూడు, గూడు, కుటుంబం కోసం పడని కష్టం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తనను గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా


తల్లిదండ్రులతో చిన్నారి అక్షయ

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 21: దీపావళి సందర్భంగా జరిగిన ప్రమాదంలో శరీరం కాలిపోయి బాధపడుతున్న చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన కాజీపేట నరేష్, సుమలత దంపతుల ఏడేళ్ల కుమార్తె అక్షయ శరీరం కాలిపోయి అస్వస్థతకు గురైనట్టు తెలుసుకున్న కలెక్టర్ ఆ చిన్నారి తండ్రికి ఆదివారం స్వయంగా ఫోన్ చేశారు. చిన్నారి చికిత్సకు రూ. 2లక్షలు అవసరం అవుతాయని తండ్రి తెలపడంతో వెంటనే స్పందించిన ఆయన మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

పిల్లల రక్షణపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ముగుళ్లపల్లి, ఏప్రిల్ 21: రెండురోజుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానుండగా తమ పిల్లల రక్షణ పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని స్థానిక ఎస్సై బొనగాల అశోక్ అన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడం పిల్లలకు భలే సరదా..ఉరకలు వేసే సమయం అయినందున గ్రామాల్లోని బావులు, వాగులు, వంకలు, చెరువులు, కుంటల్లో మధ్యాహ్నం వేళ ఈతకోసం వెళ్తుంటారని అన్నారు. ఈత రాని పిల్లలు బావులు, చెరువుల్లో మునిగి ఊపిరాడక మృతిచెందడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఏమాత్రం పిల్లల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉంటూ పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయ్యేవరకు కనిపెట్టుకుంటూ ఉండాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ ఇవ్వాలి

రాష్ట్ర నేత దుద్దిళ్ల శ్రీనుబాబు

కాటారం, ఏప్రిల్ 21: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఇచ్చిన మెజారిటీ కన్నా అధికంగా ఇవ్వాలన్నారు. మండలంలోని ధన్వాడలో ఆదివారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, మల్హర్‌రావు, మహాముత్తారం, పలిమెల మండలాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పార్లమెంట్ ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలను కాంగ్రెస్ అధిష్ఠానం అప్పగించిందన్నారు. దీంతో పార్టీ శ్రేణులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి పలు వర్గాలకు అన్యాయం చేసిన బీజేపీ, బీఆర్‌ఎస్‌ను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా పలు అంశాల అమలు, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు కాంగ్రెస్, అనుబంధసంఘాల నాయకులు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనే ధ్యేయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రాజయ్య, సడువలి, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, రాణిబాయి, మల్హల్‌రావు, మహిళా నేతలు సుగుణ, రాజమ్మ, మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, మండల అధ్యక్షుడు చీమల సందీప్, పీఏసీఎస్ ఛైర్మన్ తిరుపతిరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దుద్దిళ్ల శ్రీనుబాబు